www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శనివారం, 8.06.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 236

## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణపై చర్చ?
- నామినేటెడ్ పోస్టులపై కూడా డిస్కషన్స్
- ఇటీవల 8 ఎంపీ సీట్లు గెలిచిన కాంగ్రెస్
- సొంత జిల్లాలో ఓటమి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హస్తినకు పయనమయ్యారు. శనివారం రోజున ఢిల్లీలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

....మిగతా 2 లో



## ఇరిగేషన్ శాఖను... కేసీఆర్ నాశనం చేశారు

- మేడిగడ్డ, అన్నారంలో పనులు సంతృప్తికరం
- సుందిళ్ల పనులను వేగవంతం చేయాలి
- ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు
- కాంట్రాక్ట్ నిర్మాణ సంస్థ ఖర్చుతోనే రిపేయిర్
- ప్రాజెక్టు నిరుపయోగం
- 90 వేల కోట్లకు వడ్డీ కడుతున్నాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన మధ్యంతర నివేదికలోని సిఫార్సుల ప్రకారం పనులు జరుగుతున్నాయి. తాజాగా ఈ కమిటీ కొన్ని పనులు సూచిస్తూ వేగవంతం చేయాలని తెలిపింది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల్లో జరుగుతున్న పనుల పురోగతి, ప్రస్తుత పరిస్థితులు, ఎన్డీఎస్ఏ సూచించిన మేరకు జరుగుతున్నాయా? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా పెద్దపల్లి జిల్లా సుందిళ్ల బ్యారేజీకి చేరుకొని, అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలం అన్నారం బ్యారేజీని

▶... వివరాలు 2లో

## దక్షిణాదిని... దున్నేశాం

- పవన్ అంటే ఓ తుపాన్
- ఏపీలో అద్భుత విజయం సాధించాం
- కేరళలో బోణీ కొట్టాం
- నరేంద్ర మోడీ



BJP

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు ప్రధాని నరేంద్రమోడీ. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఎన్డీయే సమావేశానికి కూటమిలోని పార్టీల అధినేతలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ పవన్‌ను పొగిడేశారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ అని పరిచయం చేస్తూ.. ఆయన పవన్ కాదు, తుపాన్ అంటూ ప్రశంసలు కురిపించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అద్భుత విజయం సాధించామన్న మోడీ.. ఇది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిందన్నారు. పవన్, చంద్రబాబుల వల్లే ఏపీలో భారీ విజయం దక్కిందని ప్రధాని తెలిపారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. మోడీ నాయకత్వానికి జనసేన మద్దతిస్తుందన్నారు. ఆయన బాటలో నడిచేందుకు సిద్ధంగా ఉన్నామని.. మోడీ ప్రధానిగా ఉన్నంత వరకు భారత్ ఏ దేశానికీ తలొగ్గదన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మోడీ స్ఫూర్తిగా

....మిగతా 2 లో





## స్కూల్ యూనిఫాం కుట్టు చార్జీల పెంపు

- రూ.50 నుంచి రూ.75కు
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

▶... వివరాలు 2లో

## తీన్మార్ మల్లన్న... విజయం

- హోరాహోరీగా సాగిన పోరు
- పూర్తైన ఎలిమినేషన్ రౌండ్
- గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి





**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** హోరాహోరీగా సాగిన నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎట్టకేలకు ఫలితం వచ్చేసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ గెలుపొందారు. మూడు రోజులుగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో.. మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 43 మందితో పాటు బీజేపీ అభ్యర్థిని కూడా ఎలిమినేట్ చేయగా.. చివరికి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి కూడా ఎలిమినేషన్

....మిగతా 2 లో

## బాబు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ 2



## కార్పొ'రేట్' నుంచి ఉపశమనం కలిగించేలా

- బడిబాటలో సరికొత్త ప్రచారం
- 'అమ్మ' కమిటీలకే బాధ్యతలు
- స్కూళ్ళ బాగోగులపై వారికే అధికారం
- ప్రైవేట్ వల్ల కలిగే ఆర్థిక నష్టాలు
- ప్రభుత్వం స్కూళ్ల ద్వారా జరిగే లబ్ధి
- స్టూడెంట్స్ కు ఉచితంగా షూస్
- రూ.667 కోట్లతో పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు
- ప్రజలకు వివరించేలా విద్యాశాఖ ప్లాన్

2



## లక్షల మంది విద్యార్థుల... ఆందోళన పట్టదా

- నీట్‌లో అవకతవకలపై మోదీ సర్కార్ ను నిలదీసిన ప్రియాంకాగాంధీ..

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** దేశవ్యాప్తంగా వైద్య కాలేజీల్లో ఎంబీబీఎస్ తదితర యూజీ కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించే 'నీట్-2024' పరీక్షలో అవకతవకలపై దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా డిమాండ్ చేశారు. 'నీట్-2024'లో అవకతవకలపై విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ పెట్టారు. నీట్ పరీక్షా పత్రం లీక్ అయింది. నీట్ ఫలితాల్లోనూ కుంభకోణం జరిగిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఒకే పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడంపై

....మిగతా 2 లో

## మల్లారెడ్డి హాస్టల్‌లో... దారుణం!



- విద్యార్థులకు పురుగుల అన్నం
- ఆందోళనకు దిగిన విద్యార్థులు
- అన్నం, స్వీట్స్ లో పురుగులు
- భారీగా ఫీజులు తీసుకుంటూ సరైన భోజనం పెట్టరా? అంటూ విద్యార్థుల ఆగ్రహం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ హాస్టల్ లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. హైదరాబాద్ శివారు గండి మైసమ్మ లో ఉన్న ఎమ్మార్ ఈసీ క్యాంపస్ వసతి గృహంలో 2024, మార్చి 4వ తేదీ సోమవారం రాత్రి విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాత్రి భోజన సమయంలో అన్నం, స్వీట్ లో పురుగులు రావడంతో విద్యార్థులు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం

▶ వివరాలు 2లో

# దక్షిణాదిని దున్నేశాం

**మొదటిపేజీ తరువాయి :**



నిలిచారని , ఆయన నేతృత్వంలో పనిచేయడాన్ని గర్వంగా భావిస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కాగా.. ఈ సమావేశంలో నరేంద్రమోడీని ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా భాగస్వామ్య పక్షాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. అనంతరం బీజేపీ కురువృద్ధులు ఎల్ కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీల నివాసానికి వెళ్లిన మోడీ.. ఆయన ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. కూటమి విజయానికి వ్యూహాలు, ఎత్తుగడలు, పలు అంశాలు దోహదం కారణం కావొచ్చు.. కానీ వీటికి మించి అసలైన శక్తి పవన్ కళ్యాణ్. నచ్చినా, నచ్చకున్నా ఈ విషయాన్ని ఒప్పుకుని తీరాలి. జగన్ నిన్ను ఈసారి గెలవనివ్వను, అథ:పాతాళానికి తొక్కేస్తానన్న పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగానే దానిని నిలబెట్టుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్ట్ అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును పరామర్శించి బయటకు వస్తూనే ఇకపై టీడీపీ కలిసి జనసేన సాగుతుందని పొత్తు ప్రకటన చేశారు. చంద్రబాబు బెయిల్‌పై విడుదలయ్యాక పొత్తు చర్చలు, ఉమ్మడి కార్యాచరణపై మంతనాలు జరిపారు. 50 నుంచి 60 స్థానాలు ఇవ్వకుంటే పొత్తు వద్దని కుల పెద్దలు హెచ్చరించినా పవన్ కళ్యాణ్ పట్టించుకోలేదు. అలాగే బీజేపీ కూడా కూటమిలోకి వస్తేనే ఎలక్షనీరింగ్ సరిగా చేయగలమనే ఉద్దేశంతో ఆ పార్టీని కలుపుకుని పోయేందుకు పవన్ పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కాషాయ పెద్దలతో భేటీ అయ్యారు. బీజేపీ అడిగినన్ని సీట్లు ఇవ్వడం కోసం చివరికి తనకు దక్కిన స్థానాలను కూడా వదులుకున్నారు.

# మల్లారెడ్డి హాస్టల్‌లో... దారుణం!

**మొదటిపేజీ తరువాయి :**

వ్యక్తం చేస్తూ క్యాంపస్ లో మల్లారెడ్డి హాస్టల్ లో దారుణం నిరసన చేపట్టారు. క్వాలిటీ ఫుట్ పెట్టడం లేదని.. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. ఇటీవల కూడా మల్లారెడ్డి కాలేజ్ లో పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థులు, విద్యార్థి సంఘాల ధర్నాలు చేశారు. దీంతో ఫుడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని, విద్యార్థులకు క్వాలిటీ ఫుడ్ పెడతామని కాలేజీ చైర్మన్ మల్లారెడ్డి హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు. అయితే, కొద్ది రోజులకే మళ్లీ అన్నంలో పురుగులు రావడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మల్లారెడ్డి వచ్చేంత వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. దీంతో క్యాంపస్ లో ఉద్రిక్తత నెలకొంది.

# చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఫిక్స్

- కార్యక్రమానికి మోదీ సహా పలువురు సీఎంలు హాజరు

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :** ఏపీ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న ఉదయం 11.27 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఎన్డీయే కూటమి ముఖ్యనేతలు, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉన్నందున, ఎయిమ్స్ సమీపంలోని స్థలాన్ని ముందుగా పరిశీలించారు.
ఆ ప్రాంతం అనువుగా లేక పోవడంతో గన్నవరంలో మరో ప్రాంతాన్ని పరిశీలించారు. గన్నవరం ఎయిర్పోర్ట్ సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సభావేదిక నిర్మాణం కోసం ఇప్పటికే 12 లారీలలో సామగ్రిని తీసుకొచ్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టి.డి.జనార్దన్, మంతెన సత్యనారాయణ రాజు, పెందుర్తి వెంకటేశ్ తదితరులు సభా స్థలాన్ని పరిశీలించారు.

# ఇంటర్ మూల్యంకనం కేంద్రాల్లో నిరసన

- పెండింగ్ రెమ్యూనరేషన్ చెల్లించాలని డిమాండ్
- రాష్ట్రవ్యాప్తంగా వాల్యుయేషన్ క్యాంప్ ఆఫీసర్లకు వినతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వర్తించిన లెక్చరర్లకు వెంటనే పెండింగ్ రెమ్యూనరేషన్ చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కొప్పిశెట్టి సురేశ్ డిమాండ్ చేశారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్ష వాల్యుయేషన్ కేంద్రాల్లో శుక్రవారం లెక్చరర్లు నిరనన తెలిపారు. అనంతరం క్యాంప్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల క్రితం ఇంటర్ పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్, థియరీ, స్పాట్ విధులు చేసిన వారికి విధుల అనంతరం రెమ్యూనరేషన్ చెల్లించేవారని, కానీ రెండేండ్లుగా చెల్లింపులు చేయకుండా ఆన్ లైన్ ద్వారా చెల్లిస్తానని చెబుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాగా ఈనెల 9న సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# తీన్మార్ మల్లన్న విజయం..

**మొదటిపేజీ తరువాయి :**

కావడంతో చివరికి తీన్మార్ మలన్నన్నే విజయం వరించింది. రెండో ప్రధాన్యత ఓటులో మల్లన్నకు రాకేశ్ రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకోకపోయినా మల్లన్న విజయం సాధించటం గమనార్హం. అయితే.. ముందు నుంచీ తీన్మార్ మల్లన్న ఆధిక్యం చూపించారు. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఏ రౌండ్‌లోనూ పోటీ ఇవ్వలేకపోయారు. చివరకు రాకేశ్ రెడ్డి ఎలిమినేషన్ కావడంతోనే తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైంది. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటన చేశారు. నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకు 43 మంది సభ్యుల ఎలిమినేషన్ పూర్తయ్యింది. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 896 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 598 ఓట్లు, బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డికి 399 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 218 ఓట్లు వచ్చాయి. నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యింది. నాలుగు రౌండ్ల తర్వాత ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. కాంగ్రెస్ - 1,22,813 (తీన్మార్ మల్లన్న), బీఆర్ఎస్ - 1,04,248 (ఏనుగుల రాకేష్ రెడ్డి), బీజేపీ - 43,313 (గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి), అశోక్ పాల్వారి - 29,697 (స్వతంత్ర అభ్యర్థి) ఓట్లు పోలయ్యాయి. తీర్మాన్ మల్లన్న 18,565 ఓట్ల మెజార్టీతో కొనసాగుతున్నారు. మూడో రౌండ్



ముగిసేసరికి కాంగ్రెస్ అభ్యర్థి తీర్మార్ మల్లన్నకు లక్షకు పైగా ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 87356 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి 34516 ఓట్లతో మూడో స్థానంలో, స్వతంత్ర అభ్యర్థి అశోక్ 27,493 ఓట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు.
నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రెండో రౌండ్ కౌంటింగ్ పూర్తయింది. రెండు రౌండ్ల తర్వాత లక్షా 92 వేల మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. మొదటి రౌండ్‌తో పోల్చుకుంటే రెండవ రౌండ్‌లో తీన్మార్ మల్లన్నకు మెజారిటీ కాస్త తగ్గింది. రెండు రౌండ్లు ముగిసే సరికి మల్లన్న 14,672 ఓట్ల మెజారిటీతో ముందంజలో ఉన్నారు.

# ఇరిగేషన్ శాఖను కేసీఆర్ నాశనం చేశారు.

**మొదటిపేజీ తరువాయి :**

పరిశీలించారు. అక్కడి నుంచి మేడిగడ్డ బ్యారేజికి చేరుకొని పనులు పరిశీలించారు. నదీ గర్భంలోకి షీట్ ఫైల్స్ దింపడం, సీసీ బ్లాక్ అమరిక, గ్రౌంటింగ్, గేట్ల కటింగ్ పనుల ప్రగతిని చూశారు. తాత్కాలిక పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో వర్షాలు ప్రారంభమయ్యేసరికి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
పనుల పురోగతిని నేడు పరిశీలించామన్న మంత్రి ఉత్తమ్, మేడిగడ్డ, అన్నారంలో పనులు సంతృప్తికరంగా సాగుతున్నాయని తెలిపారు. సుందిళ్ల బ్యారేజీ పనులు చాలా నెమ్మదిగా చేస్తున్నారని, సుందిళ్ల పనులను వేగవంతం చేయాలని హెచ్చరించామని వివరించారు. ఇరిగేషన్ శాఖను కేసీఆర్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డ ఆయన, జ్యుడీషియల్ కమిటీ రిపోర్టు ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండిపోయింది. మేడిగడ్డ కుంగినప్పుడే నీళ్లు కిందికి వదిలితే డ్యామేజ్ ఇంతగా ఉండేది కాదని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు పనులు కొనసాగిస్తున్నాం. మేడిగడ్డ, అన్నారంలో పనులు సంతృప్తికరంగా సాగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు చాలా నెమ్మదిగా చేస్తున్నారు. వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థను హెచ్చరించమని పేర్కొన్నారు. జ్యుడీషియల్ కమిటీ రిపోర్టు ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే

రిపేర్లు చేసినా కాళేశ్వరం బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను



పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు ఉత్తమ్. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసిఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు.

# కార్పొ'రేట్' నుంచి ఉపశమనం కలిగించేలా



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చేపడుతున్న బడి బాట కార్యక్రమంలో విద్యాశాఖ సరికొత్త ప్రచారాన్ని చేపట్టనుంది. నిరుపేద విద్యార్థులకు కార్పొ'రేట్' భారాన్ని తగ్గించి వారికి ఉపశమనం కలిగించేలా కార్యాచరణ రూపొందించుకుకంది. ప్రైవేట్ పాఠశాలల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను వివరించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంది. అలాగే ప్రభుత్వ స్కూళ్ల ద్వారా జరిగే లబ్ధి ఏంటనేది కూడా వివరించనుంది. ప్రైవేటు మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేయాలని ఫిక్స్ అయింది. అమ్మ కమిటీలకే పాఠశాలల బాగోగు బాధ్యతలు ఇవ్వనుంది. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడం, విద్యార్థుల నమోదు శాతం పెంచటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తల్లిదండ్రులను చైతన్యవంతులను చేస్తోంది. ప్రైవేట్ స్కూళ్లలో చేరితే రూ.50 వేల నుంచి రూ 1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇప్పుడు ఆదా చేసే డబ్బును వారి పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేసుకోవచ్చంటూ సరికొత్తగా ప్రచారం చేపట్టింది. రాష్ట్రమంతటా ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసింది. వీటి అధ్వర్యంలో అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్‌ను ఉచితంగా అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6వ తేదీ నుంచి మొదలైన బడిబాట ఈనెల 19వ తేదీ వరకు కొనసాగనుంది. బడీడు పిల్లలను, బడిమానేసిన విద్యారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలతోపాటు, విద్యా శాఖాధికారులు, హెడ్మాస్టర్లు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఇదే బడిబాట సందర్భంగా ప్రైవేట్ స్కూళ్లపై మోజు తగ్గించి ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి కృషి చేసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల బాగోగులు, బాధ్యతలను అమ్మ కమిటీలకు అప్పగించటం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 26,823 పాఠశాలల్లో 20,680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారు. 17,729 పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ ఈ కమిటీలకు అప్పగించారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వం ఈ సారి వేసవిలోనే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ.667.25 కోట్లు కేటాయించింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా చెల్లించింది.

# లక్షల మంది విద్యార్థుల ఆందోళన పట్టదా

**మొదటిపేజీ తరువాయి :**

తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ పరీక్ష నిర్వహణలో జరిగిన పలు రకాల అవకతవకలు వెలుగు చూడాల్సి ఉంది. మరోవైపు నీట్ ఫలితాలు వెల్లడించగానే దేశవ్యాప్తంగా పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వార్తలొచ్చాయి. ఇది చాలా విచారకరం, దిగ్భ్రాంతికరం' అని రాసుకొచ్చారు. 'లక్షల మంది విద్యార్థుల వాణిని ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నది? నీట్ పరీక్షా ఫలితాల్లో అవకతవకలపై విద్యార్థులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు రావాలి. విద్యార్థుల ఫిర్యాదులపై దర్యాప్తు చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?' అని ప్రియాంక నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం నీట్ పరీక్షల్లో అవకతవకలకు కేంద్ర ప్రభుత్వానిదే ప్రత్యక్ష బాధ్యత అని స్పష్టం చేశారు. 'నీట్‌తో సహా దేశంలో జరుగుతున్న పలు పరీక్షల్లో రిగ్గింగ్, పేపర్ లీక్స్, అవినీతి నిత్యకృత్యంగా మారింది. నియామక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ప్రభుత్వం యువత భవితవ్యంతో ఆటలాడుకుంటున్నది. ప్రతిభావంతులైన విద్యార్థులకు న్యాయం చేకూర్చేందుకు నీట్ పరీక్షలో అవకతవకలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించాలి' అని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అవకతవకలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ డిమాండ్ చేశారు

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి :**

సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు ఎంపీలు కూడా ఢిల్లీకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందిన నేపథ్యంలో.. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై ప్రాధాన్యత సంతరించుకుంది.
ఇదిలా ఉంటే.. కాంగ్రెస్ అధిష్ఠానంతో కొత్త టీపీసీసీ అధ్యక్షుడి నియామకం, మంత్రి వర్గ విస్తరణతో పాటు రాష్ట్రంలోని నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించి.. కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని శ్రేణులు భావిస్తున్నారు. కాగా.. లోక్ సభ ఎన్నికలు కాగానే.. కొత్త టీపీసీసీ అధ్యక్షున్ని నియమిస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్తుండటం.. లోక్ సభ ఎన్నికల్లోనూ మంచి ఫలితాలే రాబట్టటంతో.. కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయాలు తీసుకుంటారని శ్రేణులు భావిస్తున్నారు.
మరోవైపు.. మొన్న వెలువడిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, జహీరాబాద్ నుంచి సురేశ్ కుమార్ షెట్కార్, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, నల్గొండ నుంచి కుందూరు రఘువీర్, భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ నుంచి కడియం కావ్య, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, ఖమ్మం నుంచి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపొందారు.

# స్కూల్ యూనిఫాం కుట్టు చార్జీల పెంపు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఇచ్చే స్కూల్ యూనిఫాం కుట్టు చార్జీలను పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ విద్యార్థులకు అందించే యూనిఫామ్ లను మహిళా సంఘాల చేత సర్కార్ కుట్టిస్తోంది. కాగా గతంలో ఈ చార్జీ రూ.50 ఉండగా తాజాగా రూ.75 కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. రూ.25 పెంచారు. తెలంగాణలో ఈనెల 12న ప్రభుత్వ స్కూళ్లు రీఓపెన్ కానున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసింది సర్కార్. అందులో భాగంగా స్కూళ్ల మరమ్మతులు పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. ఇప్పటికే స్కూల్ టెక్ట్స్ బుక్స్, యూనిఫామ్స్ పాఠశాలలకు చేరుకుంటున్నాయి. జూన్ 12న జరగనున్న స్కూళ్ల రీ ఓపెనింగ్ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి సైతం పాల్గొనను న్నారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు కూడా ఆ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# సీఎం ప్రాతినిధ్యం వహించిన ప్రతిచోట బీజేపీ గెలుపు



- బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కైనా బీజేపీని నిలువరించలేకపోయారు
- ఆగస్టు 15న రుణమాఫీ చేస్తారని నమ్మకం లేదు
- 14 రాష్ట్రాల్లో కాంగ్రెస్ డకౌట్
- ఒక్క ఎంపీ స్థానాన్నీ గెలవలేదు
- బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ప్రతి చోట బీజేపీ గెలుపొందిందని, ఈ విజయాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కైనా బీజేపీని నిలువరించలేకపోయారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి సిట్టింగ్ స్థానం మల్కాజిగిరి, సీఎం సొంత జిల్లా పాలమూరులో, రేవంత్ ఇన్చార్జిగా ఉన్న చేవెళ్లలోనూ బీజేపీ విజయం సాధించిందని ఆయన కొనియాడారు. రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలను రెఫరెండంగా తీసుకోవాలని ఓట్లడిగారని, 16 స్థానాలు వస్తాయన్నారని, కానీ 8 స్థానాలకే కాంగ్రెస్ పరిమితమైందని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 15న రైతు రుణమాఫీ చేస్తారని నమ్మకం లేదని, దీనిని డిసెంబర్ 9కి వాయిదా వేస్తారని ప్రచారం జరుగుతోందన్నారు. రుణమాఫీకి రూ.40 వేల కోట్ల కావాలని, ఎక్కడి నుంచి తెస్తారో రైతులకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ లో ఎలా ఓడిపోయామనే అంశంపై ఉన్న శ్రద్ధ, రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్ పై లేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. రేవంత్ రెడ్డి కేవలం తన కుర్చీని కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్యారెంటీలను పూర్తిగా పక్కకు పెట్టారన్నారు. 14 రాష్ట్రాల్లో కాంగ్రెస్ డకౌట్ అయిందని, ఒక్క పార్లమెంట్ స్థానం కూడా గెలవలేదన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి విఠల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ వందకు 18 మార్కులతో ఫెయిల్ అయ్యి సంబురాలు చేసుకుంటోందని ఎద్దేవాచేశారు. గతం కంటే బీజేపీకి ఓటింగ్ శాతం భారీగా పెరిగిందన్నారు. గతంలో నెహ్రూ మూడోసారి పీఎం అయ్యారని, ఆ రికార్డ్ మోడీ బద్దలుకొట్టారన్నారు. షేర్ మార్కెట్ లో స్కాం జరిగితే రెగ్యులర్ అథారిటీ కి కంప్లైంట్ చేయాలని విఠల్ సూచించారు. కాంగ్రెస్ హయాంలో హర్షత్ మెహతా స్కాం జరిగిందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రెగ్యులర్ అథారిటీనీ రాహుల్ గాంధీ మర్చిపోయారా అని ఫైరయ్యారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఘన విజయం సాధిస్తుందని తెలిశాక మార్కెట్ విపరీతంగా పెరిగిపోయిందే తప్పితే.. ఎన్డీయే అధికారంలోకి వస్తుందని మార్కెట్ పడిపోలేదని, ఇది రాహుల్ గాంధీకి ఎలా అర్థమైందో తెలియడం లేదని చురకలంటించారు. మార్కెట్ అంటే కేవలం అదాని, అంబానీయే కాదని, దేశ ప్రజలు కూడా ఉంటారని తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలో క్యాపిటలిస్ట్ లకు ఇష్టమొచ్చినట్లుగా అప్పులిప్పించి, దేశం వదిలి పారిపోయేలా చేశారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకులను సొంత ఏటీఎంలా వాడుకుందని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ కు పదేండ్ల తరువాత కూడా 99 సీట్లలోనే గెలిచిందని కిశోర్ రెడ్డి చురకలంటించారు.

# అద్వాణీ ఇంటికి మోదీ

- బీజేపీ అగ్రనేతల ఆశీస్సులు తీసుకున్నా మోది

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** ఎన్డీఏ పక్ష నేతగా ఎన్నికై, మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో బీజేపీ అగ్రనేతలను కలిశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. శుక్రవారం మాజీ ఉప ప్రధాని, భారతరత్న ఎల్కే అద్వాణీ, సీనియర్ నేత మురళీ మనోహర్ జోషీ నివాసాలకు వెళ్లి ఆశీస్సులు తీసుకున్నారు మోదీ. మొదట అద్వాణీ ఇంటికి వెళ్లి పుష్పం గుచ్ఛం ఇచ్చిన ప్రధాని, కాసేపు ఆయనతో ముచ్చటించారు. అనంతరం అద్వాణీ నివాసం నుంచి బయలుదేరిన మోదీ, బీజేపీ మరో దిగ్గజ నేత మురళీ మనోహార్ జోషి నివాసానికి వెళ్లారు. ప్రధానికి సాదర స్వాగతం పలికిన మురళీ మనోహర్, శాలువా కప్పి మోదీని సత్కరించారు. తర్వాత ఇద్దరు కాసేపు ముచ్చటించుకున్నారు. ఆ తర్వాత మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఇంటికి వెళ్లి కలిశారు.

# ఘనంగా సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,విశాలభారతి :** కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ లో సీనియర్ పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేయించి, శాలువతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, గింజుపల్లి వేణు, తెల్ల హరికృష్ణ, ఎడ్ల రంజిత్ పటేల్, రిషి రాజు, మారుతి సాగర్, అనిల్, సత్య, శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వెంకట్ మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్కౌంటర్

- ఏడుగురు నక్సలైట్లు మృతి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణ్‌పుర్- దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గోబెల్ అటవీ ప్రాంతంలో పోలీసులతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఏడుగురు నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. ఘటనా స్థలం నుంచి మందుగుండు సామగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)తో కలిసి సంయుక్త ఆపరేషన్ చేపట్టగా ఎదురు కాల్పులు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. మృతులను నారాయణ్‌పుర్, దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. తాజా ఎన్‌కౌంటర్‌తో కలిసి గతేడాది కాలంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటి వరకు 122 మంది మావోయిస్టులు మృతి చెందారు. మే 23న నారాయణ్‌పుర్ - బిజాపుర్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.



# కుట్రల వల్లే ఆదిలాబాద్ ఎంపీ సీటు కోల్పోయాం

- మంత్రి సీతక్క

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఎంపీ అభ్యర్థి ఎవరైనా ఆ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి తప్ప, ఇతరుల కోసం పనిచేసేవారు రాజకీయాల్లో ఎన్నడూ ఎదగలేరని మంత్రి సీతక్క అన్నారు. వాస్తవానికి ఆదిలాబాద్లో కాంగ్రెస్ గెలిచేదని, కానీ తమ పార్టీలోనే కొంతమందికి ఎంపీ అభ్యర్థి నచ్చకపోవడంతోపాటు కొన్ని కుట్రలు జరిగాయని ఆరోపించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ఛార్జిగా శక్తి వంచన లేకుండా శాయశక్తులా కృషిచేశానని చెప్పారు. నియోజకవర్గ ఓటమిపై సమీక్షించిన నేపథ్యంలో కొంతమంది నాయకుల వల్లే ఆ స్థానాన్ని కోల్పోయినట్లు తెలుస్తోందని తెలిపారు. అలాంటి వాళ్లు రాజకీయాల్లో ఎదగరని, మనస్ఫూర్తిగా పనిచేసే వారే భవిష్యత్తులో మంచి నేతలుగా ఎదుగుతారన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పలు గ్రామాలలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ క్రమంలో ముకాళ్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో శివసత్తులతో కలిసి కాసేపు నృత్యం చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్సభ ఎన్నికల్లో బీజేపీ నాయకులు రాముని పేరు చెప్పి ఓట్లు అడిగారని, కానీ అయోధ్యలోనే అక్కడి ప్రజలు మోదీని నిరాకరించారని ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వాలను కూలగొట్టిన ఘనత బీజేపీదే

ప్రధాని నరేంద్ర మోదీ తన స్వార్థం కోసం ఎన్నికలు నిర్వహించేందుకు మూడు నెలలు సమయం తీసుకున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ను నిర్వీర్యం చేయాలని, తమ ప్రజా కార్యక్రమాలు అడ్డుకోవాలనే ఇన్ని రోజులు సమయం తీసుకున్నారని విమర్శించారు. రాముని పేరు చెప్పి బీజేపీ నాయకులు రాజ్యాలను కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. దాదాపు పది రాష్ట్రాల ప్రభుత్వాలను కూలగొట్టిన ఘనత బీజేపీకే దక్కుతోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలను స్వేచ్ఛగా కలుస్తున్నానని పేర్కొన్నారు.



# నకిలీ బీరు కంపెనీలకు అనుమతులు ఇవ్వకండి

- సీఎం రేవంత్ క్రిశాంక్ బహిరంగ లేఖ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని ప్రవేశపెట్టొద్దని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో కొత్తగా వ్యాపారం చేసేందుకు ఎలాంటి మద్యం కంపెనీలు ప్రతిపాదన పెట్టలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మొదట చెప్పారని సోం డిస్టిలరీస్ సంస్థకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని తామే బయటపెట్టిన తర్వాత నిజాన్ని ఒప్పుకొన్నారని లేఖలో పేర్కొన్నారు. సోం డిస్టిలరీస్కు అనుమతులు వాస్తవమే కానీ, తనకు ఎలాంటి సమాచారం లేదని మంత్రి ప్రకటన ఇచ్చినట్లు గుర్తు చేశారు. దీనిపై ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.సోం డిస్టిలరీస్ సంస్థ ప్రభుత్వ సంస్థల వద్ద రుణాలు తీసుకొని ఎగ్గొడుతూ, కల్తీ మద్యం వ్యాపారం చేయడంలో ప్రఖ్యాతి గాంచింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆ సంస్థ కల్తీ బీరును ధ్వంసం చేసే చిత్రాన్ని లేఖతో పాటు జతపరిచాను. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి కల్తీ మద్యం లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడారు. దయచేసి కమీషన్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ బీరు తయారు చేసే కంపెనీలకు అనుమతులు ఇచ్చి ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకు రావొద్దు. సోం డిస్టిలరీస్కు ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేస్తూ విక్రయదారుల ఆరోగ్యాన్ని కాపాడుతారని భావిస్తున్నానని క్రిశాంక్ అన్నారు.

# రామోజీ రావు తీవ్ర అస్వస్థత

- స్టార్ ఆస్పత్రిలో ట్రీట్ మెంట్
- వెంటిలేటర్ మీద చికిత్స
- తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రామోజీ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తెలుగు మీడియా మొఘల్‌గా పేరుపొందిన ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీ రావు అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పించారని సమాచారం. ఈ వార్తతో మీడియా రంగంలో కలకలం రేపింది. అతడి ఆరోగ్యం ఎలా ఉందని మీడియాతోపాటు రాజకీయ ప్రముఖులు ఆరా తీస్తున్నారు. 87 ఏళ్ల రామోజీ రావు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గతంలో కూడా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందారు. అస్వస్థతకు గురయిన రామోజీరావును నానక్ రామ్ గూడలోని స్టార్ ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలుస్తోంది. ఆయనకు వెంటిలేటర్ మీద వైద్యం అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రామోజీకి వైద్య సేవలు అందుతున్నాయి. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనేది మాత్రం ఇప్పటివరకు వైద్యులు వెల్లడించలేదు. 24 గంటలు గడిస్తే కానీ అతడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలిసే అవకాశం ఉంది. కాగా రామోజీ రావు మీడియాతోపాటు అనేక వ్యాపారాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈనాడు సంస్థలు, రామోజీ ఫిల్మ్ సిటీ, మార్గదర్శి చిట్‌ఫండ్స్, ప్రియా ఫుడ్స్ వంటి వ్యాపార సామ్రాజ్యాన్ని రామోజీ రావు నడిపిస్తున్నారు. తెలుగు మీడియాలో ప్రధానమైన ఈనాడు సంస్థ ఆయన ఆధ్వర్యంలోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. తెలుగు రాజకీయాల్లో రామోజీరావు కీలక పాత్ర వహిస్తున్నారు. తాజాగా ఏపీ ఎన్నికల్లో ఈనాడు ప్రధాన భూమిక పోషించింది. గత ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ పరోక్షంగా త్వరలో కొలువుదీరనున్న కూటమి ప్రభుత్వానికి సహకరించారు. ఇక కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రామోజీ రావుకు మధ్య అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్ నేరుగా ఈనాడు పేరు ప్రస్తావిస్తూ రామోజీ రావుపై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఇలా ఏపీ రాజకీయాల్లో రామోజీ పేరు తీసివేయలేనిది.

మీ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా
ఫొటోలతో సహా సమస్యకు సంబంధించిన
సమాచారాన్ని...
ఈ క్రింది వాట్సాప్ నంబర్ కు షేర్
చేయగలరు...
9912162531

## రైతులు లింగాకర్షణ బుట్టలు వాడాలి



**సైదాపూర్, విశాల భారతి :** పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణ కోసం రైతులు లింగాకర్షణ బుట్టలు వాడాలని నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధి వంగ, రఘు అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామంలో రైతులకు కార్గిల్ సంస్థ, సేఫర్డ్ సంస్థ సహకారంతో లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా రఘు మాట్లాడుతూ పత్తి పండించే రైతులందరూ మంచి పత్తిని పండించాలంటే పురుగుల నియంత్రణ చాలా అవసరమని, అందులో ముఖ్యంగా గులాబీ రంగు పురుగు అనేది ఎక్కువగా నష్టం చేస్తున్నదని, దీనివల్ల పత్తి దిగుబడి తగ్గడం, పత్తి నాణ్యత తగ్గడంతో మార్కెట్లో మంచి రేటు రాకపోవడం వలన రైతులకు చాలా నష్టం జరుగుతుందన్నారు. భూమిలో దాగి ఉన్న ప్యూపదశ పురుగులను నియంత్రించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కేశవపూర్ రైతు ఉత్పత్తిదారుల ప్రతినిధులు మౌనిక,రాజేందర్,లత 120 మంది పత్తి రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలో 90 ఆరోగ్య వైద్య శిబిరాలు

▶▶ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కో ఆర్డినేటర్ కాంతారావు



**భద్రాచలం: విశాలభారతి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలైన చర్ల, పర్ణశాల, నర్సాపురం, దుమ్ముగూడెం, దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నేటివరకు 90 ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించామని జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 5570 మందికి వైద్య సహాయం , మందులు పంపిణి, గర్భిణీ సీలకు తలసీమియా సికెల్ సెల్ అనీమియా వాది నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి , దివ్య నయన్, రేణుక రెడ్డి, సుభాష్, ప్రాథమిక ఆరోగ్య సిబంది, మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కట్టను తవ్వి దారి చేసిన ఘనుడు

▶▶ హద్దులు మారుతున్న సద్దులచెరువు పట్టించుకోని అధికారులు



**సూర్యాపేట, విశాలభారతి:** కట్టను తవ్వి దారిగా మార్చిన సంఘటన శుక్రవారం వెలుగు లోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు సుందరికరణ లక్ష్యం నీరు కారుతోంది. కాలువ వెంట కొంత దారి ఉండాలనే పద్దతి లెక్క చేయకుండా కొందరు సర్వీస్ రోడ్డు ను, మరికొందరు కాలువ తీయటానికి వీలు లేకుండా కాలువ వెంట స్థలం ను ఆక్రమించినా అధికారులకు కనిపి ంచడం లేదని విమర్శలు వస్తున్నాయి. పరిమాణం ప్రకారం కట్ట ర్యాంప్ ను అధికారులు నిర్మాణం చేపట్టి సుందరికరణ చేస్తే కొందరు ర్యాంప్ ను కూడా తెంపి రోడ్డు ను నిర్మిస్తున్నారు. నెంబర్ 2 స్కూల్ వెనుక మినీ ట్యాంక్ బండ్ వద్ద కాలువకు ప్రక్కన పట్టణానికి చెందిన ఓ బట్టల వ్యాపారి ఆయన ఇంటి స్థలం ఉంది. స్కూల్ పిల్లలు, ప్రజలు ప్రతి రోజు నడుచుకుంటూ తన స్థలం నుండి వెళ్తున్నారని దానిని రోడ్డు గా మార్చే అవకాశం ఉందనే ఉద్దేశ్యంతో తన స్థలం చుట్టూ కంచె వేసుకున్నారు. ఆ సమయంలో పరిసర ప్రాంత ప్రజలు వచ్చి వేరే ప్లాట్ వారు దారి ఇచ్చారు, మీరు కూడా ఇవ్వమని అడిగారు.సదరు వ్యక్తి తన ప్లాట్ నుంచి దారి ఇచ్చే ప్రసక్తే లేదని కాకపోతే పక్కన ఉన్న మున్సిపాలిటీ కట్ట మెట్లను కూల్చి ,మినీ ట్యాంక్ బండ్ కట్టను తవ్వి కాలి నడకకు దారి చేయిస్తానని చెప్పి దారి చేయించాడని స్థానికులు పేర్కొన్నారు. ఆ దారిన పిల్లలు వెళ్లేటప్పుడు10ఎత్తులో ఉన్న కాలువలో పడి పోయే ప్రమాదకరంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బాల్కొండ, విశాల భారతి:** నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బాల్కొండ నియోజక వర్గం భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల కాంగ్రెస్ నాయకులు బోజా గౌడ్, చరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో నిరుపేదలైన స్రవంతికి రూ.45వేలు, అలాగే అల్పన దేవికి రూ.15వేలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్రన్న, బోద గంగారం, భూమేష్,బోడ గంగాధర్, రాజశేఖర్, శ్రీనివాస్ ,శేఖర్, మహేష్, చాకలి గంగారం, వంజరి శంకర్,కుమ్మరి శంకర్,బొప్పన్న పాల్గొన్నారు.

## మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

▶▶ జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి విశాల భారతి:** ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, 100కి లేదా కంట్రోల్ రూమ్ 63039 23200 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలియజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్ట్ లను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుంది అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు.

## అవినీతి దొంగలను వెలికి తీస్తాం

▶▶ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

▶▶ డబల్ బెడ్ రూమ్ లో జరిగిన గోల్ మాల్ బట్టబయలు చేస్తాం

▶▶ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్



**వనపర్తి విశాల భారతి:** మున్సిపాలిటీ అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడ్డ దొంగలను వెలికితీస్తాం అని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ అన్నారు. శుక్రవారం నంది హిల్స్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారంలో ఉన్నప్పుడు ఎగిసి పడ్డ మీరు, ప్రస్తుత బీఆర్ఎస్ పరిస్థితి గుండుసున్నన్న సామెత గుర్తు చేయకండి అని హితవు పలికారు. రాజీవ్ చౌక్ సమీపంలో నిరుపేదల జీవనం ఉపాధి కోసం బ్రతికెందుకు వాళ్ళ డబ్బాల ఏర్పాటుకు వారి నుంచి డబ్బులు వసూలు చేసిన ఘనత మీది కాదా..? అని ప్రశ్నించారు. మీరు అన్న దేశ్ కీ నేతన్న నినాదం మొన్న జరిగిన పార్లమెంటు ఫలితాల్లో తేటతెల్లయింది. బిజెపి పార్టీతో మీకు ఉన్న లోపాయికారి ఒప్పందం వల్ల డిపాజిట్లు గల్లంతైన పరిస్థితి నెలకొంది. మీ హాయంలో జరిగిన అవినీతి ఎక్కడ బయటపడుతుందో అని ముందు ముందుగానే పత్రిక సమావేశాలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ లో ఏ సమస్య వచ్చిన నాయకత్వం చూసుకుంటుంది అంతర్గతంగా చర్చించుకొని మా సమస్య సర్దిపెట్టుకుంటామని.. మా పార్టీలో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తే ఊరుకోం అని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, లక్కాకుల సతీష్, చీర్ల సత్యం, నక్క రాములు, మధు గౌడ్, పలువురు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత



**భద్రాద్రి, విశాలభారతి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి జి పి ఎస్ సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వివరించారు.జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లలో మొత్తం 8,871 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా భద్రతాపరంగా మరియు ఇతర శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని అన్నారు. ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ షాపులు తెరిచి ఉంచరాదని తెలియజేసారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు బయోమెట్రిక్,వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.

## స్పూరియోస్ సీడ్స్ మాత్రమే విత్తన డీలర్ దుకాణాల్లో విక్రయించాలి



**ధర్పల్లి విశాల భారతి,:** శుక్రవారం ధర్పల్లి మండలంలోని విత్తన డీలర్ దుకాణాల్లో జాయింట్ టాస్క్ ఫోర్స్ గా రెవిన్యూ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, అగ్రి కల్చర్ డిపార్ట్మెంట్ తో కలిసి స్పూరియోస్ సీడ్స్ కోసమని అధికారులు అంతా కలిసి తనిఖీలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విత్తనాలు డీలర్స్ రైతులందరికీ విత్తనాలు ఇచ్చే విధంగా ఎటువంటి కల్తి విత్తనాలు ఇవ్వొద్దని డీలర్స్ అందరికీ విజ్ఞప్తి చేయడం జరిగి ంది. అలాగే సీడ్ ప్యాకెట్స్ వచ్చే బిల్స్ కూడా తప్పకుండా వాళ్లకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీందర్, ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్, ఎఈఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**పాలకీడు, విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అభ్యసించవచ్చని మండలంలోని పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ అన్నారు. నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని, డిజిటల్ బోర్డుల ఉప యోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఆంగ్ల మధ్యమం లో బోధిస్తామన్నారు . పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యారని, దాతల సహకారంతో కంప్యూటర్ విద్యను అందిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో పెంచికల్ దిన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరికొండ అనిల్ కుమార్ ఉపాధ్యాయులు టి రాఘవరెడ్డి ఏ వెంకటేశ్వర్లు కె.ఆర్ శ్యాంసుందర్ బి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## నల్ల కనెక్షన్ పై ఇంటింటి సర్వే నిర్వహించాలి



**వనపర్తి విశాల భారతి:** జిల్లా మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లపై ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. జిల్లాలో ఎన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్నాయి, ఎంత మోతాదులో వస్తున్నాయి, ఇంకా నల్ల కనెక్షన్లు రాని కుటుంబాలు ఎన్ని ఉన్నాయి అనే వివరాలను తెలుసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయాల్సిందిగా ఆదేశించింది. ఇదే కార్యక్రమము పై శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గురించి వివరించారు. ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి తెలుసుకోవడానికి మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే పక్కాగా చేయాలన్నారు. సర్వేలో ప్రతి గ్రామం లేదా మున్సిపాలిటీ లో ఎన్ని ఇళ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఉన్నాయి, ఎన్ని ఇళ్లకు లేవు, ఉన్న కనెక్షన్లలో ఎన్ని పనిచేస్తున్నాయి అనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ మేఘా రెడ్డి, ఇంచార్జి డిఆర్డిఓ నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ – 1 పరీక్ష పగడ్బందీగా నిర్వహించాలి





- జిల్లాలో 93 పరీక్షా కేంద్రాలు , హాజరు కానున్న 55,692 మంది అభ్యర్థులు
- ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేదు
- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులందరు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ జూన్ 9న నిర్వహించే గ్రూప్-%×% ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు (93) కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 55 వేల 692 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, లైజన్ అధికారులు పరీక్ష నిర్వహణలో తమకు కేటాయించిన విధులు పూర్తి బాధ్యతతో నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని, తరువాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలని, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తోపాటు టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ గిరిధర్, సైబరాబాద్ ఏసీపీ మురళి కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృగశిర కార్తె.. చేపల మార్కెట్లో బిజీబిజీ



**ఆర్మూర్, విశాల భారతి :** మృగశిర కార్తె సందర్భంగా చేపలు తినడం ఎన్నో సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తుంది. ఆర్మూర్ నియోజక వర్గంలో పలు గ్రామాలలో చెరువుల వద్ద చేపలు కొనుగోలు చేయడానికి వెళ్లారు. కిలో చేపల ధర 120 నుండి 150 రూపాయలకు విక్రయించారు. మృగశిర కార్తె సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల మోహంలో చిరునవ్వులు చిందలని గ్రామాలలో రైతులు ఆకాంక్షించారు. అయితే వేసవికాలం తర్వాత వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతుంది కావున మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. శరీరంలో వేడిని పెంచేందుకే చేపలను తింటారు.

## బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ




**పాలకీడు, విశాలభారతి:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెక్టోరియల్ అధికారులు వై రాంబాబు, పి జనార్ధన్ ఎంఈఓ పానుగోతుచత్రునాయక్ తో కలిసి నేరే డుచర్ల మున్సిపాలిటీ నందు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బ ట్టు మధు నేతృత్వంలో "బడిబాట ర్యాలీ"లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధి కారి వై రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలను విజ యవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెం చాలని కోరారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్న ఉపాధ్యాయుల బోధన తోపా టు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకా లు మరియు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం రాగి జావ డిజిటల్ విద్యాబోధన వంటి పలు సదుపాయాలు సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

## విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా బడిబాట



**పినపాక, విశాలభారతి :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యా శాఖ రుపొందించిన బడి బాట కార్యక్రమం ఉత్సాహ ంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగయ్య, ఉపా ధ్యాయులు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, డిజిటల్ స్మార్ట్ బోర్డ్ , నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నామని వారు తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ఉపాధ్యాయులు ఉదయం 7 నుండి 11 గంటల వరకు గ్రామాలలో తిరుగుతూ ఎండ వేడమిని సైతం లెక్క చేయకుండా బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు తల్లిదండ్రులకి చెపుతూ ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, సుజాత ,పాపా రావు,రఘురాం, సిఆర్పి సాంబశివరావు,స్థానిక యువత వంశీ ,శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షల వెల్లువ



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయ కుడు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లా డుతూ కష్టపడి పార్టీ కోసం పనిచేసే భువనగిరి ఎంపీ అభ్యర్థిగా గెలుపుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు కావలి బుగ్గరా ములు, ఆరుట్ల ఎంపీటీసి కావలి శ్రీనివాస్, నోముల ఎంపీటీసీ జయనందం , చేదేడు మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి , లింగంపల్లి మాజీ సర్పంచ్ పెర్క వినోద మూర్తి, నేతలు చీమల జంగయ్య యాదవ్, ఆనంగళ్ల యాదయ్య ,పంబాల బుగ్గరాములు, మారగోని మాసయ్యగౌడ్, రావుల భాషయ్య , సాతిరి ఏల్లేష్, గుడ్డి మల్లి చంద్రయ్య, అంతటిరాజు, మారసురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**మహబూబాబాద్, విశాలభారతి:** పట్టణంలో స్థానికంగా ఉన్న మహర్షి పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా, విచ్చలవిడిగా తాము నిర్ణయించిన రేటు ప్రకారం పుస్తకాలు, నోట్ బుక్స్ ,టై బెల్ట్,యునిపామ్స్ అమ్ముతున్నారని, వెంటనే ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవందర్, విజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈర్గు మనోజ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం మహర్షి పాఠశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పాటశాల యాజమాన్యం తో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదేమిటి అమ్మడం నేరం అని ప్రశ్నిస్తే ? - మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ స్కూళ్లపై ఉక్కు పాదం మోపాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో పునః ప్రారంభం కాకముందే పిల్లల తల్లిదండ్రులకు తక్షణమే పాఠ్య పుస్తకాలు తీసుకోవాలని మెసేజ్ రూపంలో పంపిస్తు, పుస్తకాలు సకాలంలో తీసుకొని యెడల, పిల్లల అడ్మిషన్ క్యాన్సిల్ అవుతుంది అంటూ తల్లిదండ్రులను వేధిస్తున్నారని, తాజాగా ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్ లో ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మకూడాదని చెప్పిన ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్న మహర్షి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వామపక్షాల జిల్లా నాయకులు గుగలోతు సూర్య ప్రకాష్, జ్యోతి బాస్, మేక వెంకటేష్, వికాస్,సాయి, కిరణ్,తరుణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రజకు డాక్టరేట్ ప్రధానం



**మరిపెడ, విశాలభారతి:** జిల్లా డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన ఇరుగు ఇంద్రజకు రాజస్థాన్ జెజెటియు యూనివర్సిటీ నుంచి ఫార్మసి విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ఖమ్మంలోని కాకాతీయ యూనివర్సిటీ అనుబంధ కళాశాల కెపిఎఎక్స్ ఫార్మసి కళాశాలలో గత 10 ఏళ్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ఇంద్రజ డిజైన్ డెవలప్మెంట్, క్యారక్టరి సేషన్ ఆఫ్ ఓరల్ డిసింటెగ్రేషన్ టాబ్లెట్ డోనోపెజల్ హైడ్రోక్లోరైడ్ సెలేజిలైన్, సీతలోప్రం హైడ్రోక్లోరైడ్ అనే అంశంపై ఆ విభాగం డాక్టర్ ఖాజా మేహరాజ్ అబుకలామ్, డాక్టర్ రాజేష్ పర్యవేక్షణలో పీహెచ్ఎ పూర్తి చేశారు. ఇంద్రజను కుటుంబ సభ్యులైన ఇరుగు సోమయ్య, పార్టు, బిక్షం, మల్లయ్య, వీరన్న, వెంకన్న, పూర్ణచందర్, గణేష్ ఎల్లయ్య అభినందించారు.

## ఆరవ తరగతి విద్యార్థుల జాబితా ప్రదర్శన



**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి అడ్మిషన్ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రొవిజినల్ ఎంపిక జాబితాను పాఠశాలలో నోటీస్ బోర్డ్ పై అతికించడం జరిగిందని ప్రిన్సిపల్ రాజేంద్ర సాహెబ్ తెలిపారు. జాబితాలో ఉన్న విద్యార్థులు సోమవారం తమ ఒరిజినల్ ధృపత్రాలు, కులము, ఆదాయ ధ్రువపత్రాలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, ఒక జత జిరాక్స్ కాపీ తో పాఠశాలలో సంప్రదించగలరని ప్రిన్సిపల్ తెలిపారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే.. మూగజీవాల మృత్యు ఘోష

- వరుస ఘటనలు జరుగుతున్న పట్టించుకోని విద్యుత్తు అధికారులు
- విద్యుత్ ఘాతకంతో పది ఏద్దు లు,ఒక ఆవు మృతి



**మరిపెడ, విశాలభారతి:** ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతకానికి గురై 11 మూగజీవులు మృతి చెందిన దుర్ఘటన మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూర్ మండలం లోనీ మంగోలిగూడెం,మేగ్య తండా ల్లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మాంగోలిగూడెం గ్రామనికి చెందిన రైతులు లునావత్ రామోజీ, లునావత్ రమేష్,లునావత్ బాలాజీ లునావత్ నరేష్,బానోత్ నరేష్,మచ్చ రాములకు చెందిన ఏడు ఎద్దులు, ఒక ఆవు అలాగే మేగ్య తండాలో బానోత్ సిరి,లకావత్ బాలు, లకావత్ సురేష్ లకు చెందిన మూడు ఎద్దులు పశుగ్రాసం కోసమని వెళ్లిన క్రమంలో అప్పటికే తెగి ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో అ మూగ జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి.

## మెడిసిన్‌లో మెరిసిన విద్యా కుసుమం

- సీనియర్ జర్నలిస్ట్ కూతురు మెడిసిన్ లో అత్యున్నత ర్యాంక్



**వనపర్తి విశాల భారతి:** సీనియర్ జర్నలిస్ట్, న్యాయవాది మాధవరావు కూతురు ప్రణతి సిందే ఇటీవల వెలువడిన మెడిసిన్ ఫలితాల్లో 547వ ర్యాంకుతో మెడిసిన్ లో సీటు సాధించింది. మెడికల్ లో సీట్ సాధించిన ప్రణతి సిందేను శుక్రవారం అఖిలపక్షం ఐక్యవేదిక సభ్యులు శాల్వాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చదివి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, తల్లిదండ్రులకు, సమాజానికి మేలు జరిగే సేవలు భవిష్యత్తులో చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో గోపాలకృష్ణ, కొత్త గొల్ల శంకర్, శివకుమార్, ఆనంద్, బొడ్డుపల్లి సతీష్, పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, విశాల భారతి :** నల్గొండ, వరంగల్, ఖమ్మ ం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గము ఎమ్మెల్సీ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) ను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమా ర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు.



## సీసీ రోడ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:** ఎల్.బి.నగర్నియోజకవర్గ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ నందు నూతనంగా నిర్మించదలచిన సీ.సీ.రోడ్డు పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితమే ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని,కావున నూతన సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని ఆదేశించారు.అలాగే అట్టి సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని పనులు ప్రారంభం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,జీ.హెచ్.ఏం.సీ.అధికారులు రఫీ,ప్రజ్ఞ,గుంటి జంగయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యంజాల సుధాకర్,జనరల్ సెక్రెటరీ రామావత్ రవి నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్,వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ,సలహాదారులు గోపినాయక్, శోభమ్మ ,హనుమంతు, నారాయణ,జాయింట్ సెక్రటరీ యాదగిరి,దేవేందర్,క్రాంతి పాల్గొన్నారు.

## రాష్ట్ర నేతల ఆశీస్సులు తీసుకున్న శ్రీ గణేష్





**విశాలభారతి, హైదరాబాద్:** కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీ గణేష్ తొలిసారిగా గాంధీ భవన్ లోకి అడుగు పెట్టారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దిపా దాస్ మున్షీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉప ఎన్నికల్లో గెలిచిన శ్రీగణేష్ కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎం.ఎల్.సి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మహేష్ కుమార్ గౌడ్, మునుగోడు ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి, రోహిన్ రెడ్డి తో లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గంలో మీర్జా బాహి మరియు అశ్రఫ్ బాహి ఆధ్వర్యంలో ఖరా?నలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ పాల్గొన్నారు.అనంతరం ఉప ఎన్నికల్లో గణ విజయం సాధించిన శ్రీగణేష్ ను వారు సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠ్య పుస్తకాల పంపిణీ



**మరిపెడ, విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుం దని మండలానికి చెందిన సిఆర్పి దోమల సత్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని విద్యావనరుల కేంద్రం నుండి పలు ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారం భమయ్యే జూన్ పన్నెండు నాడే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలను అందించాలనే లక్ష్యంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలను చేరవేస్తు న్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో నిపుణులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించబడుతుందని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకా లతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫారంలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇలి యట్ ప్రేమ్ కుమార్, సీఆర్పీలు బంగారి, జానకిరామ్, హుస్సేన్, నరేష్,బాలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**మహబూబాబాద్, విశాలభారతి:** ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమంను షీ టీం ఎస్ఐ సునంద పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో నందు షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు.



# గ్రూప్ 1 పరీక్ష.. సమర్థవంతంగా నిర్వహించాలి

- అధికారులు, అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ముందుగా పరిశీలన చేయాలి
- అదనపు కలెక్టర్ సి హెచ్ ప్రియాంక



**సూర్యాపేట, విశాలభారతి :** జిల్లాలో జూన్ 9 ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా సమర్థవంతంగా నిర్వహించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని ఆదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక నియమించిన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ -1 పరీక్షా నిర్వహణపై డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటిడెంట్లు, రూట్ అధికారులు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్కాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారుల ల శిక్షణా కార్యక్రమంలో సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9వ తేదీ న ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష సజావుగా సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు ఎస్పీ నాగేశ్వర రావు, జెడ్పి సిఈఓ అప్పారావు, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాంను కలిసిన ఓయూ ఉద్యోగులు

- సమస్యలు పరిష్కరించాలని సీఎంను ఓయూకు తీసుకురావాలని విజ్ఞప్తి



**సికింద్రాబాద్ ,విశాలభారతి :** తెలంగాణ విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగుల సంఘం (TUNTEA) అధ్యక్షుడు జ్ఞానే శ్వర్ మరియు ఉస్మానియా యూని వర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘాల నాయకులు గౌరవ ఆచా ర్యులు కోదండరాంని శుక్రవారం తార్నాకలోని నివాసంలో కలిసి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను ఓపిఎస్ , సీపీఎస్, ఆరోగ్య కార్డ్ లు, పాలక మండలిలో నాన్ టీచింగ్ ఉద్యోగులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఖాళీగా ఉన్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని , టైం స్కేల్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అందుకోసం ముఖ్యమంత్రితో చర్చించడానికి చొరవ చూపాలని అన్నారు. ముఖ్యమంత్రిని ఓయూకు తీసుకొని రావాలని అందుకోసం ఉద్యోగుల తరపున మీరు అపాయింట్మెంట్ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో ఓయూ ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడు బియ్యని జ్ఞానేశ్వర్, నాగరాజు,భీమయ్య,శంకర్ నాయక్,అశోక్,విజయ్, అక్బర్ భైగ్, భూమ్ రావు,రాజేశ్వర్ రావు, యూసుఫ్ నాయకులు పాల్గొన్నారు.

## పశువుల రవాణాకు నిర్ధారిత ప్రామాణిక పత్రాలు ఉండాలి



- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి:** పశువుల రవాణాకు నిర్ధారిత ప్రామాణిక పత్రాలు ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ, రవాణా శాఖ, పోలీస్ శాఖ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ఆవులు, ఆవు దూడలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని , పశువుల రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిధిగా ప్రామాణిక పత్రాలు ఉండాలని వీటిని తప్పకుండా పరిశీలించాలని వారు తెలిపారు. పోలీసులు పశుసంవర్ధక అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పశువుల రవాణాకు సంబంధించి ప్రతి జిల్లా, ఇతర రాష్ట్రాల సరిహద్దు వద్ద ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేయాలని ,రవాణా అయ్యే పశువుల విషయంలో నియమ నిబంధనలు క్షుణ్ణంగా పరీక్షించాలని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద పశుసంవర్ధక అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పశువులు రవాణా చేసే వాహనంలో అన్ని సౌకర్యాలు పరిశీలించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రాములు, పశుసంవర్ధక అధికారి కుమారస్వామి, ఎంవిఐ జయప్రకాశ్ రెడ్డి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## కాలం చెల్లిన సిద్ధాంతంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు



- విప్లవ పార్టీలను ఎవరు నమ్మకండి పేరూరు ఎస్సై

**వాజేడు, విశాలభారతి:** మారు మూల ఏజెన్సీ ప్రాంతమైన ములు గు జిల్లా వాజేడు మండల పరిధి లోని టేకులగూడెం గ్రామంలో పేరూరు ఎస్సై గొర్ల రమేష్ శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా ప్రజల తో మాట్లాడడం జరిగింది.కాలం చెల్లిన సిద్ధాంతాల తో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న విప్లవ పార్టీ లకు ఎవరు సహకరించకూడదని, వారివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లతే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించవల్సిందిగా కోరారు. మావోయిస్ట్ పోస్టర్స్ చూపించి అట్టి పోస్టర్స్ ను ఊర్లో అంటించి అందులోని వారెవరైనా కనిపించినట్లతే వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరములు గోప్యంగా ఉంచి వారికి తగిన బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

## ఫతేనగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి,విశాలభారతి:** ఫతేనగర్ డివిజన్ జవహర్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ రూ.9 లక్షలతో వేయనున్న డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. బస్తీలో మీరేమైనా సమస్యలు ఉన్నాయని స్థానిక వెల్ఫేర్ సంఘం ప్రతినిధులను అడగి తెలుసుకున్నారు. మరి కొంత మేర డ్రైనేజీ లైన్ పెండింగ్ ఉందన్న స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే అక్కడున్న జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ ఎక్కడెక్కడ డ్రెన్ పనులు పెండింగ్ ఉనాయో ఎంత నిధులు కావాలో అంచనాలు తయారు చేయమని ఆదేశించారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని పనులు పూర్తి చేస్తున్నామని, రానున్న వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని నాల రిటర్నింగ్ వాళ్ పనుల కొరకు అంచనాలు రెడీ చేయడం జరిగిందని, అతి త్వరలో నిధులు మంజూరు చేసుకొని పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాము ముదిరాజ్, కుక్కల కీర్తి, వెంకటేష్ సుబ్బారాయుడు గారు విద్యాసాగర్, రామ నరసయ్య, శ్రీనివాస్, విజయ లక్ష్మి, కమల, రాజు తదితరులు పాల్గొన్నారు.



# విజయ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి,విశాలభారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ 124 డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీ లైన్లకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జీహెచ్ఎంసి అధికారులు మరియు కాలనీ సంక్షేమ సంఘం అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విజయనగర్ కాలనీలో కొంత మేరకు డ్రైనేజీలు మరియు సీసీ రోడ్లు గతంలోనే నిర్మించారని, పెండింగ్ ఉన్న డ్రైనేజీ పైపు లైన్లను త్వరలో పూర్తిచేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ వైర్లకు, పారిశుద్ధ్యనికి సంబంధించి వర్షం నీరు నిల్వ వున్నటువంటి సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో ఉన్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు ఏఈ శ్రావణి, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, ఎస్.ఎఫ్.ఎ సుదర్శన్, సూపర్వైజర్ నరేందర్. విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్స్ పి.మురళీకృష్ణ మోహన్ మరియు కె.రఘుపతి రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.హనుమంత రావు, ట్రెజరర్ ఎం.ఎస్.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీస్ ఎం.చంద్రశేఖర్ మరియు పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్ గౌడ్, వెంకట్ నాయక్, యాదగిరి, బాలస్వామి, పోశెట్టిగౌడ్, రవీందర్, రవి కుమార్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, రాజ్యలక్ష్మి, శ్రీలత, పర్వీన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

